


నిజం మా నైజం

# మెరిట్

మంగళవారం, 17 డిసెంబర్ 2024

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్ : రాజు పటేల్ పెంచాల సౌజన్యంతో.. (Sr.Journalist ) MERIT BROD COSTING PVT LTD. CIN.U2219TG2017PTC120821

Hydrabad, ananthapoor, guntur, nellore, rajamandri, rajamahendravaram,Suryapet,siddipet, warangal, Karimnagar, kammam, Kurnool, Kadapa, nizamabad, vizag, Vijayawada, Tirupathi, Chennai, Bengaluru.



MERIT TV

MERIT BROD COSTING PVT

జిల్లాల వారీగా జిల్లా ఒక్కంటికి డిస్ట్రిక్ డైరెక్టర్, మరియు స్టాఫ్ రిపోర్టర్లు నియోజకవర్గ ఇన్చార్జీలు మండలాల వారిగా మండల రిపోర్టర్లు తదితరులకు అవకాశం కలదు ఆసక్తి గలవారు మాత్రమే సంప్రదించండి.

9390143786


# మంత్రివర్గ విస్తరణ ఎప్పుడు?



**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి ఏడాది అయ్యింది. కానీ.. మంత్రివర్గం పూర్తిస్థాయిలో ఏర్పాటు కాలేదు. దీనికి అనేక రాజకీయ కారణాలు ఉన్నాయనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. కేబినెట్ విస్తరణపై సీఎం, మంత్రులు రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. ఆశావహులు తమ ప్రయత్నాల్లో ఉన్నారు.**

హైదరాబాద్ బ్యూరో, మెరిట్ న్యూస్ :

తెలంగాణలో అసెంబ్లీ స్థానాల ప్రకారం కేబినెట్ లో 18 మందికి అవకాశం ఉంది. కానీ ఇప్పటికీ కేబినెట్ లో ఆరు బెర్తులు ఖాళీగా ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్నా.. ఇంకా కేబినెట్ బెర్తులు ఖాళీగానే ఉండటం చర్చనీయాంశంగా మారింది. ఈ బెర్తుల కోసం ఆశావహులు పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అటు క్యాబినెట్ విస్తరణ జరగకపోవడంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ విమర్శలు గుప్పిస్తోంది. డిసెంబరు నెలాఖరులోగా తెలంగాణ కేబినెట్ విస్తరణ ఉంటుం దని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై హైకమాండే నిర్ణయం తీసుకుంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అంటున్నారు. ఈ నేపథ్యం లో.. రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లిన ప్రతీసారి కేబినెట్ గురించి చర్చ జరుగుతోంది. ఇటీవల సీఎం ఢిల్లికి వెళ్లారు. దీంతో మంత్రివర్గ విస్తరణ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. సీఎంగా రేవంత్ రెడ్డి, మంత్రులుగా మరో 11 మంది ప్రమాణస్వీకారం చేశారు. ఇంకా ఆరుగురికి అవకాశం ఉంది. అయితే.. మంత్రివర్గ విస్తరణపై చర్చల్లో పీసీసీ అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి కూడా ఉంటారని రేవంత్ రెడ్డి వెల్లడించారు. దీంతో ఆశావహులు ఎవరికివారు మంత్రి పదవి కోసం కీలక నేతల చుట్టూ తిరుగుతున్నారు. మంత్రివర్గంలో చోటు కోసం పలువురు సీనియర్ ఎమ్మెల్యేలు, నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అదిష్ఠానానికి లేఖ రాశారు. ఉమ్మడి రంగారెడ్డి, హైదరా బాద్ జిల్లాల నుంచి ఎవరికి ఛాన్స్ లేదని.. తనను కెబినెట్‌లోకి తీసుకోవా లని కోరారు. ఆయనతో పాటు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్, వినోద్, వాకటి శ్రీహరి, మదన్ మోహన్ రావు, మైనార్టీ కోటలో షబ్బర్ అలీ, ఫిరోజ్ ఖాన్ తదితరులు మంత్రి పదవులను ఆశిస్తున్నారు.

**మహా ఎన్నికల తర్వాత..**

ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికల తర్వాత కేబినెట్ విస్తరణ ఉంటుందని అంతా ఆశించారు. అటు మహా ఎన్నికల్లో గెలుపుపై కాంగ్రెస్ ధీమాగా ఉండేది. కానీ.. ఫలితాలు ప్రతికూలంగా వచ్చాయి. ఇటు రేవంత్ మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఫలితాలు సానుకూలంగా వస్తే.. తెలంగాణ కేబినెట్ విస్తరణపై అధిష్టానం నిర్ణయం తీసుకునేదని.. కానీ ఫలితాలు ఆశించిన స్థాయిలో రాక పోవడంతో.. మరిం త ఆలస్యం అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.

**రేవంత్‌కు నో అపాయింట్‌మెంట్..**

మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల తర్వాత.. రేవంత్ రెడ్డి ఢిల్లీ పెద్దలను కలిసేందుకు ప్రయత్నించారని.. కానీ అపాయింట్‌మెంట్ లభించలేదని కాంగ్రెస్ పార్టీకి చెందిన కీలక నేత ఒకరు చెప్పారు. సోనియా, రాహుల్‌ను కలిస్తేనే మంత్రివర్గ విస్తరణ అంశం కొలిక్కి వచ్చే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. దీంతో అశావహులు నిరాశ చెందుతున్నారు. ఎప్పుడు విస్తరణ జరుగుతుందని ఎదురుచూస్తున్నారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు..
### స్పందించిన ప్రియాంక గాంధీ

హైదరాబాద్ బ్యూరో, మెరిట్ న్యూస్ :

అక్కడి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జైశంకర్ ఆశాభావం

బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై దాడుల పట్ల భారత్ గళం విప్పాలని వయనాడ్ ఎంపీ, ఏఐసీసీ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు. లోక్ సభలో ఆమె మాట్లాడుతూ... బంగ్లాదేశ్‌లో హిందువులు, క్రైస్తవులపై దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు అక్కడి ప్రభుత్వంతో మాట్లాడాలని కోరారు. 1971లో నాటి తూర్పు పాకిస్థాన్ పరిస్థితిని ఇందిరాగాంధీ ధైర్యంగా చక్కదిద్దారన్నారు. విజయ్ దివస్ సందర్భంగా... 1971లో అమరులైన వారికి లోక్ సభ వేదికగా ప్రియాంక సెల్యూట్ చేశారు. విదేశాంగ మంత్రి జైశంకర్ స్పందిస్తూ... దాడులను నిలువరించడానికి బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. హిందువులు, ఇతర మైనార్టీలపై దాడులను అక్కడి ప్రభుత్వం నిలువరించాలన్నారు. భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బంగ్లాదేశ్ వెళ్లి అక్కడి వారితో చర్చలు జరిపినట్లు చెప్పారు.

## ఈ నెల 18 నుంచి మార్చి నెల కోటా టికెట్లను విడుదల చేయనున్న టీటీడీ
### డిసెంబరు 18 నుంచి వివిధ సేవలు, దర్శనాల టికెట్ల జారీ

హైదరాబాద్ బ్యూరో, మెరిట్ న్యూస్ :

అధికారిక వెబ్ పోర్టల్ ద్వారా భక్తులు టికెట్లు పొందాలని వెల్లడి

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) మార్చి నెలకు సంబంధించి వివిధ ఆర్జిత సేవలు, దర్శనాల టికెట్లను ఈ నెల 18 నుంచి 24వ తేదీ వరకు విడుదల చేయనుంది. శ్రీవారి సుప్రభాతం, తోమాల సేవ, అర్చన, అష్టదళ పాద పద్మారాధన సేవల టికెట్లను డిసెంబరు 18న ఉదయం 10 గంటలకు ఆన్ లైన్ లో విడుదల చేయనున్నారు. ఈ టికెట్లు పొందిన వారు డిసెంబరు 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల్లోపు నగదు చెల్లించి లక్కీ డిప్ కోసం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. ఇక, శ్రీవారి కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్ సేవ, సహస్ర దీపాలంకరణ సేవ టికెట్లను డిసెంబరు 21న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. అదే రోజున (డిసెంబరు 21) వర్చువల్ సేవా టికెట్లను కూడా విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు, ఆయా సేవల ద్వారా లభించే దర్శన స్లాట్ల టికెట్లను మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయనున్నారు. డిసెంబరు 23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణం టోకెన్లు విడుదల చేయనున్నారు. అదే రోజు (డిసెంబరు 23) ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు టికెట్లను ఆన్ లైన్ లో విడుదల చేయనున్నారు. అంతేకాదు, డిసెంబరు 23వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారి కోసం టికెట్లను విడుదల చేయనున్నారు. డిసెంబరు 24న రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను విడుదల చేయనున్నారు. అదే రోజు (డిసెంబరు 24) మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలో వసతి గదుల కోటాను విడుదల చేయనున్నారు. https://ttdevasthanams.ap.gov.in అధికారిక వెబ్ పోర్టల్ ద్వారా భక్తులు ఆన్ లైన్ లో టికెట్లు పొందవచ్చని టీటీడీ వెల్లడించింది.

## నక్సలైట్ల శకం ముగిసింది
### జగదల్‌పూర్‌లో మాజీ నక్సల్స్‌తో అమిత్ షా సమావేశం



**31 మార్చి 2026 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా తరిమేస్తామన్న కేంద్రహోం మంత్రి**

**ఏడాది కాలంలో 287 మంది నక్సల్స్‌ను భద్రతా బలగాలు హతమార్చాయన్న షా**

**నక్సల్స్ జనజీవన స్రవంతిలో కలిసిపోయి అభివృద్ధికి సహకరించాలని సూచన**

హైదరాబాద్ బ్యూరో, మెరిట్ న్యూస్ :

దేశంలో నక్సలిజం చివరి అంకంలో ఉందని, మార్చి 2026 నాటికి దానిని పూర్తిగా తుడిచి పెట్టేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. చత్తీస్‌గఢ్‌లోని బస్తర్, మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన దాదాపు 30 మంది మాజీ నక్సల్స్‌తో చత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పూర్‌లో అమిత్ షా నిన్న సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సారథ్యంలో 31

రోజులుగా వార్తల్లో నిలుస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా మంచు ఫ్యామిలీకి సంబంధించి ఒక ఆసక్తికర ప్రచారం జరుగుతోంది. మోహన్ బాబు కుమారుడు మంచు మనోజ్, ఆయన భార్య మౌనిక ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టబోతున్నారని చెపుతున్నారు. జనసేనలో వారు చేరుబోతున్నారనే ప్రచారం జరుగుతోంది. నంద్యాల నుంచి పొలిటికల్ ఎంట్రీ ఇవ్వబోతున్నారని అంటున్నారు. అయితే ఈ ప్రచారంపై మనోజ్ కానీ, మౌనిక కానీ ఇంకా స్పందించలేదు. రాబోయే రోజుల్లో దీనిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

## నోటీసులకు స్పందించకపోతే మోహన్ బాబును అరెస్ట్ చేస్తాం
### పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు

హైదరాబాద్ బ్యూరో, న్యూస్‌పేజ్ :

సినీ నటుడు మోహన్ బాబు విషయంలో అంతా చట్ట ప్రకారమే జరుగుతోందని... అరెస్ట్ విషయంలో ఆలస్యం లేదని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు అన్నారు. ప్రస్తుతం విచారణ జరుగుతోందని చెప్పారు. మోహన్ బాబును విచారించేందుకు మెడికల్ సర్టిఫికెట్ తీసుకోవాలని తెలిపారు. మోహన్ బాబుకు తాము ఇప్పటికే నోటీసులు ఇచ్చామని... అయితే ఆయన డిసెంబర్ 24వ తేదీ వరకు సమయం అడిగారని సీపీ చెప్పారు. కోర్టు కూడా ఆయనకు సమయం ఇచ్చిందని తెలిపారు. 24వ తేదీ తర్వాత నోటీసులకు స్పందించకపోతే మోహన్ బాబును అరెస్ట్ చేస్తామని చెప్పారు. మోహన్ బాబు దగ్గర ఉన్న గన్స్ రాచకొండ కమిషన రేట్ పరిధిలో లేవని తెలిపారు. ఆయన వద్ద ఉన్న గన్స్ ను చిత్తూరు జిల్లా చంద్రగిరిలో డిపాజిట్ చేశారని చెప్పారు. తాను దాడి చేయడంతో జర్నలిస్టు గాయపడ్డారు కాబట్టి... ఆయనను పరిమర్శించేందుకు మోహన్ బాబు వెళ్లి ఉంటారని తెలిపారు.

## మేడారం ఆలయాలకు మహర్దశ..
### భారీగా నిధులు కేటాయింపు.. త్వరలో పనులు ప్రారంభం

హైదరాబాద్, మెరిట్ న్యూస్ :



మేడారం సమ్మక్క, సారలమ్మ ఆలయాల పునర్నిర్మాణానికి టెండరు ప్రక్రియ పూర్తయ్యింది. త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. 2026లో జరిగే మహాజాతర నాటికి పనులు పూర్తి చేయాలని అధికారులు పట్టుదలగా ఉన్నారు. ఈ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.1.92 కోట్లు మంజూరు చేసింది. దీంతో పనులు వేగంగా జరుగుతాయని అధికారులు చెబుతున్నారు. 1971లో దేవాదాయశాఖ వనదేవతలిద్దరికీ ఆలయాలు నిర్మించింది. అవి చిన్నగా ఉండటం, ప్రస్తుతం భక్తుల రాక పెరగడంతో పూజా కార్యక్రమాలకు ఇబ్బందిగా మారింది. దీంతో నూతన నిర్మాణాలు చేపట్టాలని పూజారులు ప్రభుత్వాన్ని కోరుతూ వస్తున్నారు. దీనిపై దృష్టి సారించిన దేవాదాయశాఖ.. ఈ ఏడాది మహాజాతర ముగిసిన తర్వాత మార్చిలో ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఈ నేపథ్యంలో.. నవంబరులో రూ.1.92 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. ఈ నెల 12న టెండరు ప్రక్రియ ముగిసింది. త్వరలోనే పనులు ప్రారంభించి మహా జాతర కంటే ముందే నిర్మాణం పూర్తి చేస్తామని.. మేడారం ఆలయ కార్యనిర్వహణాధికారి స్పష్టం చేశారు. మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర.. దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర. రెండేళ్లకోసారి జరిగే ఈ వనదేవతల జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. గతంలో కేవలం జాతర సమయంలోనే భక్తులు వచ్చేవారు. కానీ ఇప్పుడు నిత్యం వేల మంది అమ్మవార్ల దర్శనం కోసం వస్తున్నారు.

**మాస్టర్ ప్లాన్..**

మేడారంలోని దేవతల గద్దెల ప్రాంగణం విస్తరణకు మాస్టర్ ప్లాన్ రూపొందనుంది. నాలుగు దశాబ్దాల కిందట దాతలు నిర్మించిన గద్దెల ప్రాంగణమే ఇప్పటికీ అందుబాటులో ఉంది. జాతరకు ముందు అప్పుడప్పుడు మార్పులు, చేర్పులు చేస్తున్నారు. కానీ శాశ్వతంగా అభివృద్ధి చేయడం లేదు. గద్దెల ప్రాంగణం వద్ద ఎలాంటి మార్పులు చేయకపోవడంతో.. జాతర సమయంలో భక్తుల నియంత్రణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే మేడారం వెళ్లే రహదారుల అభివృద్ధికి రూ.17.50 కోట్లు, గెస్ట్ హౌస్‌ల నిర్మాణాలకు రూ.3.50 కోట్లు మంజూరు చేసి.. పనులు చేపట్టారు.